క్లుప్తంగా

ఆస్పత్రుల సేవలకు ఎలాంటి చెల్లింపులు అవసరం లేదు

మహారాణిపేట : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ సెంటర్లలో రిజిస్ట్రేషన్లు, రెన్యువల్‌కు డబ్బులు అడిగినట్టు తన దృష్టికి వచ్చిందని డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వరరావు అన్నారు. ఒక ఫోన్ నంబర్ ఇచ్చి ఫోన్‌పే గాని, గుగూల్‌పే గాని చేయాలని చెప్పినట్టు తెలిసిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ కంటి ఆస్పత్రికి పరికరాల అందజేత


పరికరాల జాబితాను కలెక్టర్ మల్లికార్జునకు అందజేస్తున్న డాక్టర్ వెంకట కృష్ణారావు

మహారాణిపేట : ఆంధ్ర వైద్య కళాశాల 1951వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని డాక్టర్ మద్దిమిశెట్టి అమృతవల్లి తాయారమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె రెడ్నం చంద్రకళారావు, అల్లుడు డాక్టర్ రెడ్నం వెంకట కృష్ణారావు రూ.41 లక్షల విలువ గల ఆధునిక పరికరాలను విశాఖ ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆస్పత్రికి అందజేశారు. బుధవారం కలెక్టర్ మల్లికార్జునను కలిసి పరికరాల జాబితా, ఇతర వివరాలతో కూడిన నివేదికను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దాతలను అభినందించి, ధన్యావాదాలు తెలిపారు.

మాతృ మరణాలపై డీఎంహెచ్‌వో సమీక్ష


మాతృ మరణాలపై సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట : మాతృ మరణాలు సంభవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వరరావు వైద్యాధికారులను హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన మూడు నెలల్లో జిల్లాలో రెండు చోట్ల, నరవ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధి, పెందుర్తి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక్కొక్కటి సంభవించాయన్నారు. ఇకపై అలాంటివి చోటు చేసుకోరాదన్నారు. గర్భిణులు అస్వస్థతకు గురైనప్పుడు వెంటనే తగిన వైద్యం చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి (ఇన్‌చార్జి) డాక్టర్ దొర, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎస్.జీవన్‌రాణి, ఐసీడీఎస్ పీవో జయదేవి, కేజీహెచ్ గైనకాలజిస్టు డాక్టర్ ఎస్.షర్మిలకుమారి, ఎనాస్తీషియా ప్రొఫెసర్ డాక్టర్ జి.వి.గణేష్, జనరల్ మెడిసిన్ డాక్టర్ ఆర్.జగన్నాథం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌సీబీ నాయుడు, నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.కవిత, వీజీహెచ్ గైనకాలజిస్టు డాక్టర్ శ్రీదేవి, ప్రాజెక్టు అధికారి ఐ.మనోరమ, 108 జిల్లా మేనేజర్ వి.త్రినాథరావు, వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి కూచిపూడి నృత్యంలో శిక్షణ

కంచరపాలెం: గొల్ల కంచరపాలెం సీతారామ మందిరంలో మీనాక్షి కూచిపూడి డ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి జూన్ 1 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు మీనాక్షి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూచిపూడి బేసిక్స్, కూచిపూడి ఐటెమ్స్, కూచిపూడి థీమ్స్, ఫ్లోక్ డాన్స్, సినీ క్లాసికల్ నృత్యాలపై ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటలకు శిక్షణ ఇస్తామన్నారు. వివరాలకు 76800 10709 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

సీఎం జగన్‌తోనే సంపూర్ణ అభివృద్ధి

- ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి
- 29వ వార్డులో వాసుపల్లితో కలిసి విస్తృత ప్రచారం
- హారతులిచ్చి, అఖండ స్వాగతం పలికిన మహిళలు


చంటి పిల్లాడిని ఎత్తుకుని ప్రచారం చేస్తున్న వాసుపల్లి


29వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్ : విద్య, వైద్యం, ఉపాధితో పాటు రాష్ట్రాభివృద్ధి జరిగి, పిల్లల భవిష్యత్ మెరుగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకు రావాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్తో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బొత్స ఝాన్సీతో పాటు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు పలువురు నాయకులు పాల్గొని డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులు ముందుగా నాయకులను గజమాలతో సత్కరించారు.

ప్రచారం సాగిందిలా..

వార్డు పరిధి దండుబజార్ డౌన్ చందకవీధి సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభమైన ప్రచారం దిబ్బలపాలెం, వాల్తేర్ మెయిన్‌రోడ్డు, ప్రకాశరావుపేట, కన్నయ్యపేట, ఆంథోనీనగర్, రామజోగిపేట తదితర ప్రాంతాల గుండా సాగింది. దిబ్బలపాలెంలో స్థానికులు పలు సమస్యలను వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు వాసుపల్లికి హారతులు పట్టారు. యాదవ కులస్తులు గొర్రె పిల్లను బహూకరించారు. ప్రచారంలో భాగంగా జడ్జి కోర్టు సమీపాన ఫుట్‌పాత్‌పై చెప్పులు కుట్టుకునే వ్యక్తి పక్కన కూర్చుని వాసుపల్లి అతనితో మాటామంతి కలిపారు. బ్యాగు కుడుతూ వినూత్న ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించే జగనన్నను మనమంతా బలపరుచుకోవాలన్నారు. విశాఖ అభివృద్ధికి పార్లమెంట్‌లో గళమెత్తుతాను అన్నారు. దక్షిణ ప్రజల బాగోగుల కోసం నిత్యం తపించే వాసుపల్లిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ 29వ వార్డులో అత్యధికంగా ఉన్న యాదవ కమ్యూనిటీ అంతా వాసుపల్లికి మద్దతుగా, జగనన్నకు అండగా ఉండాలన్నారు.

కార్యక్రమంలో కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, బొండాడ వెంకట్రావు, బీచ్ రమణ, ఎలమంచిలి సంతోష్, గండి అప్పలరాజు, డొప్ప సూరి, ఎర్రా బుజ్జి, నందవరపు శ్రీనివాస్, నందకిషోర్, కొండ్రు సతీష్, నొడగల శివ, రామకృష్ణ, సతీష్ చల్లారావు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో యాదవ కులస్తులిచ్చిన గొర్రెపిల్లను చూపుతున్న వాసుపల్లి గణేష్‌కుమార్

ప్రజల ప్రోత్సాహం ఉత్సాహాన్నిస్తోంది..


దిబ్బలపాలెంలో వాసుపల్లికి హారతిస్తున్న మహిళ

ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా కులం, మతం, పార్టీలు చూడకుండా జగనన్నను గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. వారి మాటలు మరింత ఉత్సాహం ఇస్తున్నాయన్నారు. జగనన్న పాలనలో అనునిత్యం పేదలకు మంచి చేయడానికే ఆయన తపించారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మరాదని ప్రజలకు తెలిపారు.

ఘనంగా మే డే


పాపాహోంలో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న వీఎస్‌ఆర్‌కే గణపతి


సీఐటీయూ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఆర్‌కేఎస్‌వీ కుమార్

అల్లిపురం : మే డే సందర్భంగా బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సీపీఐ, సీపీఎం కార్యాలయాలతో పాటు పలు కార్మిక సంఘాలు పతాకాలు ఎగరేసాయి.

సీపీఎం ఆధ్వర్యంలో..

జగదాంబ దరి సీఐటీయూ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ పతాకావిష్కరణ చేశారు. మే డే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓ ఆప్టెక్స్, వాచ్‌హౌస్, సీఎంఆర్, జీవీఎంసీ జోన్-3 కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించి సీఐటీయూ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.సుబ్బారావు, పి.మణి, వై.రాజు, జి.పోలేశ్వరరావు, ఎం.సూరీడు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

అల్లిపురం సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పాల్గొని పతాకావిష్కరణ చేపట్టారు. అనంతరం మే డే ప్రతిజ్ఞ చేపట్టారు.

విద్యుత్ శ్రామిక్ భవన్‌లో..

గ్రీన్‌పార్కు దరి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో గల విద్యుత్ శ్రామిక్ భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో డిస్కం కార్యదర్శి వీఎస్‌ఆర్‌కే గణపతి పాల్గొని పతాకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీరు ఎల్.మహేంద్రనాథ్ ప్రారంభించారు. అనంతరం పాపాహోం, ప్రేమ సమాజంలో అన్నదానం చేశారు. 1104 యూనియన్ నాయకులు బి.గురునాథరావు, ఎ.నూకరాజు, ఎస్.చిరంజీవులు, ఎం.శ్రీనివాస్, టి.గోపాలరావు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో..

మహారాణిపేట : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చిరాజు అన్నారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం ఏఎంసీ ఆవరణలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్‌తో కలిసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు జేడీ నాయుడు మాట్లాడుతూ కార్మికుల పోరాట ఫలితంగా నెలకు రూ. 16,000 జీతం సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో సీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి, అడిషనల్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ కుమార్, కేజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


పారిశుధ్య సిబ్బందికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సిబ్బందికి మెగా మెడికల్ క్యాంపు

కేజీహెచ్‌లో మేడేను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది సేవలను కొనియాడారు. అసిస్టెంటు డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కార్మిక చట్టాల ప్రకారం శానిటేషన్ సిబ్బందికి అన్ని వసతులు కలిప్తున్నామన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

విశాఖ స్పోర్ట్స్ : ఈకోర్స్ వాల్తేర్ డివిజన్ అంతర్ విభాగాల కబడ్డీ పోటీలు బుధవారంతో ముగిసాయి. డివిజనల్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా ఈ పోటీలు నిర్వహించగా పలు డివిజన్లకు చెందిన మెన్, వుమెన్ జట్లు పాల్గొన్నాయి. మెన్ ఫైనల్స్‌లో ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్) జట్టు 36-28తో మెకానికల్ (కారేజ్ వేగన్) జట్టుపై విజయం సాధించింది. వుమెన్ ఫైనల్‌లో మెకానికల్ (కారేజ్ వేగన్) జట్టు 38-34తో సివిల్ ఇంజినీరింగ్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు ఈకోర్స్ వాల్తేర్ క్రీడాధికారి ప్రవీణ్‌భాటి ట్రోఫీలందించారు.

వైఎస్సార్‌సీపీలో చేరికల జోరు


శ్రీ భారతి జాలరి కుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో వాసుపల్లి


పార్టీలో చేరిన ముస్లిం నాయకులతో వాసుపల్లి


పార్టీలో చేరిన 35వ వార్డు టీడీపీ, జనసేన నాయకులతో వాసుపల్లి


35వ వార్డు జనసేన నాయకుడు నర్సింగరావు, మహిళలతో వాసుపల్లి


గంగపల గిరిధర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన జనసేన నాయకుడు మైలపల్లి శ్రీనివాసరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి


బొబ్బిలి రజక సంఘం ప్రతినిధులతో వాసుపల్లి


రాపాక శ్రీను ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువతతో వాసుపల్లి

అల్లిపురం : వైఎస్సార్‌సీపీలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు వెల్లువలా వచ్చి చేరుతున్నారు. జగనన్న పాలన మెచ్చి పార్టీలోకి వస్తున్నట్లు వారు తెలిపారు.

వంద మంది మహిళల చేరిక..

వార్డు జనసేన సీనియర్ నాయకుడు కె. నర్సింగరావు వంద మంది జనసేన మహిళలతో కలసి పార్టీలో చేరారు.

గంపల గిరిధర్ ఆధ్వర్యంలో..

పార్టీ నాయకుడు గంపల గిరిధర్ ఆధ్వర్యంలో మత్స్యకార నాయకుడు, జనసేన నియోజకవర్గ నేత మైలపల్లి శ్రీనివాసరావుతో పాటు జనసేన నాయకులు దుడ్డు రవి, తెడ్డు ఎల్లాజీరావు, లక్కోజు సత్యనారాయణ, పి.బసవరాజు పార్టీలో చేరారు.

30వ వార్డు నుంచి..

వార్డు మాజీ కార్పొరేటర్ పోతురాజు (పులి) ఆధ్వర్యంలో శ్రీ భారతి జాలరి కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కూర్మాన అప్పారావు, సీహెచ్ సత్యనారాయణ, అచ్యుతరావు, సీహెచ్ ఆంజనేయులు, పోతురాజు పార్టీలో చేరారు.

'కోడూరి' ఆధ్వర్యంలో..

30వ వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం, మాజీ కార్పొరేటర్ పోతురాజు ఆధ్వర్యంలో వార్డుకు చెందిన యంగ్ యూత్ బాయ్స్ సుమారు 40 మంది పార్టీలో చేరారు.

39వ వార్డు నుంచి..

మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఖాజావల్లి ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు మహ్మద్ ఇస్మాయిల్, సయ్యద్ ఖాసీం, మహ్మద్ ఆరీఫ్, సయ్యద్ మదర్, సయ్యద్ అక్బర్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

34వ వార్డు నుంచి..

వార్డు నాయకుడు పుక్కల్ల అప్పన్న ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపేటకు చెందిన వంద మంది జనసేన, టీడీపీ కార్యకర్తలు పార్టీలో చేరారు.

28వ వార్డు నుంచి..

బొబ్బిలి రజక సంఘం అధ్యక్షుడు బి.వెంకటరావు ఆధ్వర్యంలో వీర బొబ్బిలి రజక సంఘం ప్రతినిధులు యండమూరి మురళి, రమణ, శంకర్రావు, చల్లపల్లి మురళీకృష్ణ, దుర్గాప్రసాద్, రమేష్, గురుమూర్తి, పోలిపల్లి నారాయణ, దాకమర్రి నర్సింగ్ పార్టీలో చేరారు. వాసుపల్లి పార్టీలోకి వారిని ఆహ్వానించారు.

పార్టీలో చేరిన కాంగ్రెస్ శ్రేణులు..

35వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తలు టి.కోటి, సీహెచ్ మల్లికార్జున, కె.అప్పలరావు, పూలకొట్టు రామారావు, బి.సింహాచలమ్మతో పాటు సుమారు 60 మంది వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు టెంకి దుర్గ, గండి బోయిన చిన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

రాపాక శ్రీను ఆధ్వర్యంలో..

పార్టీ వార్డు ప్రతినిధి రాపాక శ్రీను ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

35వ వార్డు నుంచి..

జగదాంబ : 35వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

ప్రచార పర్వం


వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు పాల శ్రీహరిరెడ్డి వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం తదితర ప్రాంతాల్లో యల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, పాల్తేటి ఊర్వశి, కొడమంచిలి శ్రీను తదితరులతో కలసి ప్రచారం నిర్వహించారు.


35వ వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి

వైఎస్సార్‌సీపీ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని దక్షిణలో పలువురు నాయకులు ప్రజలను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

డాబాగార్డెన్స్/అల్లిపురం/జగదాంబ/మహారాణిపేట


పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో వార్డు నాయకులు ముత్తాబత్తుల రమేష్, పీవీ కృష్ణారెడ్డి నారాయణవీధి, మిరపకాయలవీధి, సాయిబాబావీధి ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.


36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, వార్డు నాయకుడు మాసిపోగు రాజు ద్వారం వారి వీధిలో ప్రచారం చేశారు.


వెంకటేశ్వరమెట్ట, శ్రీవారి పాదాలు, మూడు గుళ్లు ప్రాంతాల్లో నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, బొద్దేటి ప్రసాద్ తదితరులు ప్రచారం చేశారు.


39వ వార్డు పరిధి లక్ష్మీటాకీస్, పార్క్ ఏరియా, రాణిబొమ్మ ఏరియా, థామ్సన్ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ప్రచారం చేశారు.


30వ వార్డు పరిధి రెల్లివీధి, ఎస్సీ కాలనీ, సాలిపేట, మంథా వారి వీధి, జెండా చెట్టు తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం నాయకులతో కలిసి ప్రచారం చేశారు.

జిల్లా కోర్టులో మంచినీరు ఏర్పాటు

హర్షం వ్యక్తం చేసిన కక్షిదారులు, న్యాయవాదులు

సాక్షి ఎఫెక్ట్..


క్రిమినల్ కోర్టు భవనంలో ఏర్పాటు చేసిన వాటర్ బాటిళ్లు

అల్లిపురం : జిల్లా కోర్టులో తాగునీటి ఇబ్బందిపై సాక్షిలో బుధవారం ప్రచురితమైన 'సరిపడినంత తాగునీరు అందించాలి' వార్తకు స్పందన లభించింది. అసోసియేషన్ ప్రతినిధులు కోర్టు ఆవరణలో తాగునీరు ఏర్పాటు చేశారు. దీంతో కక్షిదారులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఎండాకాలం అంతా ఈ విధంగానే తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. అదే విధంగా కొత్త కోర్టు కాంప్లెక్స్ అపారిశుధ్యంగా ఉందని, ఎక్కడ పడితే అక్కడ దుమ్ము, వాడి పడేసిన వాటర్ బాటిళ్ల దర్శనమిస్తున్నాయని పలువురు తెలిపారు. వాష్ రూమ్‌లు దుర్వాసనతో సరైన నిర్వహణ లేక అధ్వానంగా కనిపిస్తున్నాయని అంటున్నారు. కోర్టు ఆవరణలో డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసి ఆ సమస్యను కూడా పరిష్కరించాలని పలువురు కక్షిదారులు విజ్ఞప్తి చేశారు.

'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ

సీతంపేట: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల భారతం కవితా సంకలనం పుస్తకావిష్కరణ సభ బుధవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగింది. ముఖ్య అతిథి నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య వి.బాలమోహన్‌దాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవితలు చదివి వినిపించారు. అరసం కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందే జగన్ ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

దాబాగార్డెన్స్ : సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని జీవీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర నాయకుడు మహదేవ్ ఆనందరావు తెలిపారు. మేడేను పురస్కరించుకుని బుధవారం జీవీఎంసీ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులు ఆనందరావుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి లక్షా 36 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పించడమే కాక రెగ్యులర్ చేసిందన్నారు. అలాగే గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులతో పాటు వైద్య విభాగంలో 60 వేల పోస్టులు భర్తీ చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా క్లాప్ వాహనాల డ్రైవర్లను నియమించారని, ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు దళారీల బాధ లేకుండా జీతం, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నారని చెప్పారు. యూజీడీ, పీహెచ్ డ్రైవర్ల జీతాలను రూ.15 వేల నుంచి రూ.24 వేలకు, ఆప్కోస్‌లో ఉన్న నాన్ పీహెచ్ వర్కర్ల జీతం రూ.12 వేల నుంచి రూ.15 వేలకు పెంచారన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు రూ.15 వేల నుంచి రూ.18,500 పెంచేందుకు కమిటీ రిపోర్ట్ ద్వారా జీవో ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఇలా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, మేడే సందర్భంగా వైఎస్సార్ టీయూసీ తరఫున సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు పలకాలని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.